# నెవరెండింగ్

-ముచ్చర్ల రజనీశకుంతల

ఒడిలో తలపెట్టి "ప్లీజ్ రాయరూ..." అని అడుగుతూ ఉంటే ఓ యాంగిల్లో బేలగా, మరో డైమన్షన్‌లో అమాయకంగా, ఇంకో కోణంలో బొద్దుగా, టోటల్‌గా ముద్దుగా అనిపించి "న్నో" అనాలని పించాక, "నువ్వడిగేక కాదంటానా?" రేంజ్‌లో అతగాడు మంత్ర ముగ్ధుడి కజినై, తిరిగి, బెడ్‌రూమ్‌లో ఉన్న తన రైటింగ్ టేబుల్ దగ్గర సెటిలయ్యేడు.

ఇక్కడ అండగా ఉంటే, విరజకు అతడు.... మొగుడు.... ప్రాణనాథుడు.... ఈ కథలో అతడే హీరో గనుక, అతడ్ని అతడనే అంటాం.... ఆ పేరునే కంటిన్యూ చేద్దాం... అన్నట్టు అతడే గొప్ప రచయిత.

అతడికి భార్యంటే ఇష్టం... ఒక్కో మనిషికి, ఒక్కో ముద్దు పేరు ఉండొచ్చు.... అది కామన్.... ఉండకపోనూ వచ్చు... అది వేరే విషయం. భార్య విరజంటే అతనికి బోల్డు ఇష్టం.... ఎంతిష్టమంటే భార్యను ముద్దుగా, మూడ్‌లో (అతడెప్పుడు మూడ్‌లోనే ఉంటాడు) ఇష్టంగా ఇష్టబెన్సూ.... అని ముద్దు పేరుతో పిలిచేంత ముద్దంత ఇష్టం.

★★★

నా మొగుడులాంటి మొగుడు ఈ హోల్ ప్రపంచంలో, ఆ మాటకొస్తే ఏ గ్రహంలోనూ, బుద్ధిజీవులుంటే ఆ గ్రహంలోనూ ఇంత బుద్ధిమంతుడైన మొగుడు ఉండడని విరజ స్ట్రాంగ్ ఫీలింగ్. నా మొగుడంటే చచ్చేంత ఇష్టం... నా మొగుడు రాసే అక్షరాలంటే చచ్చి మళ్లీ నా మొగుడి కోసమే బ్రతకాలన్నంత ఇష్టం... .... అంటూ ఉంటుంది.

అట్లాంటి విరజకు బుల్లి బుల్లి బలహీనతలు... ... తిక్కవేషాలూ ఉన్నాయి. అవేవీ అతడ్ని బాధించవు. ఎందుకంటే తన భార్య చూపించే ప్రేమ ముందు అవి 'నథింగ్'లా అనిపిస్తాయి.

★★★

ఓసారి మహాబలిపురం వెళ్దామంది... అక్కడ హిల్‌స్టేషన్‌లో ఆకాశానికి, నేలకు మధ్య వాకింగ్ చేసే మేఘాలకు షేక్‌హ్యాండివ్వాలని అంది.

భార్య అడిగిందే తడవుగా తీసుకెళ్లాడు. హిల్ స్టేషన్‌లో ఓ ఏర్లీ షైన్ మార్నింగ్... మార్నింగ్ వాక్ చేసే మేఘాలను చేత్తో తాకుతూ, ఎంజాయ్ చేస్తూ, చిన్న పిల్లలా గెంతులేసింది.... గొంతు పట్టేసింది... ఫీవర్ వచ్చేసింది. యమర్జంటుగా డాక్టర్ వచ్చేసి, ట్రీట్‌మెంట్ చేసి వెయ్యి రూపాయల బిల్లు ఇచ్చేసి వెళ్లిపోయాడు. వెంటనే తెగ బాధపడిపోయింది.

మాంచి రొమాంటిక్ ప్లేస్‌లో, వెయ్యి రూపాయలు డాక్టర్‌కు ఖర్చు చేశామని వాపోయింది. "ఈ ఇన్సిడెంట్ మీదో కథ రాసి, నా మనసుకు శాంతి కలిగించండి..." అంది.

భార్య అడిగిందే తడవుగా పంచఘనిలానే డాక్టర్ ఇన్సిడెంట్‌ని ఎడిట్ చేసి "సారీ... ప్రవరాఖ్య" పేరుతో సరసమైన కథ రాసేడు.

ఆ కథ సెలక్టవ్వడం... పదిహేను వందల రెమ్యూనరేషన్, కథ ప్రచురణకు ముందే అందడంతో... .... ఇంటికొచ్చిన వారంలోపే కథ ప్రచురించబడ్డంతో విరజ ఎగిరి గంతేసింది. "నా డబ్బులు గట్టివి..." అంటూ మంగళసూత్రాలను కళ్లకు, భర్త చేతులను పెదవులకు అద్దుకుంది.

★★★

చైనా సేల్ ఫీవర్ జనాల్లో మాస్ హిస్టీరియాలా, టీవీ మేనియాలా ఆక్రమించుకుంటున్న వేళ.... భర్తకి చెప్పకుండా చైనా సేల్‌కు వెళ్లింది. ఏదైనా అరవై మూడు రూపాయలే అనడంతో, తెగ హేపీ ఫీలై, అతడి కోసం షేవింగ్ సెట్ తీసుకు వచ్చింది.

ఆ షేవింగ్ సెట్ జనరల్‌బజార్‌లో ముప్ఫై రూపాయలకే దొరుకుతుందని.... చైనా సేల్‌లో ఏవి నిజంగా చీపో చూసి కొనాలని భార్యని సుతిమెత్తగా మందలించారు.

"నన్ను చైనా సేలోడు మోసం చేశాడు.... ముప్పయి మూడు రూపాయలు మోసం చేశాడంటూ మూ్డ్రోజులు టిఫిన్ మానేసి ఫ్రూట్ జ్యూస్‌తో కడుపు నింపుకొంది... భార్య బాధ చూసి అతడూ తెగ ఫీలై... "నువ్వేం ఫీలవ్వకు.... నువ్వు నష్టపోయి నా ముప్పయి మూడు రూపాయలకు ఇరవై రెట్లు నీ వల్లే సంపాదిస్తావని భార్యకు చెప్పి... వెంటనే 'చైనా సేల్' పేరుతో కామెడీ కథ రాశాడు.

అది అబ్బాయి... ఆ కథతో ఏడొందల యాభై రూపాయల పారితోషికం ఠంచన్‌గా చేతికంది... విరజ మొహం ఫోర్‌సెంట్ బల్బయింది.

"చూసేవా.... అంతా విష్ణుమాయలా....నువ్వు చేసే ప్రతీ పని... నాకు 'మనీ' తెచ్చిపెడుతూంది. నువ్వు నా దేవతవు... నా మనసుకు అల్లుకున్న సన్నజాజి తీగవు.... అంటూ బొడ్డుమల్లెలాంటి నడుమ్మీద భార్యను ముద్దు పెట్టుకున్నాడు.

చూసేరా... నా బిడియాలతో తిక్కపనులతో ఇల్లే కొనేశారు.. అంటోంది మొగుడు తన కోసం కొన్న బుల్లి ఇంటిని చూసి... మురిసి.

★★★

అలా అతడు రాసిన కథలో సింహభాగం భార్య అమాయకత్వంలో నుంచి, భార్య తన మీద ప్రేమించిన ప్రేమ తాలూకు ఫ్లేవర్‌లో నుంచి పుట్టినవే... అందుకే అతనికి భార్యంటే అంతిష్టం... ఎంతిష్టం అంటే తను భార్య కోసం అవసరమైతే తన కిడ్నీ ఒకటి ఇచ్చేంత... భార్య కోసం చచ్చి మళ్లీ పుట్టేంత...

★★★

అట్లాంటి అతడికి ఆ వేళ సాయంత్రమే ఓ ఇన్సిడెంట్ అతడి పాలిట స్టోరీ యాక్సిడెంటయింది. భార్యను తీస్కొని ఈట్‌స్ట్రీట్‌కు వెళ్లాడు. అప్పుడు జరిగిందా ఇన్సిడెంట్. స్క్రీన్‌ప్లేలోకి వెళ్తే...

★★★

వేడివేడి ఇడ్లీ, కారప్పొడి కాంబినేషన్, ఉప్మా

పెసరట్టు, ఫిల్టర్ కాఫీ... తాగి.. వస్తోంటే... కాఫీపొడి ఘుమఘుమలు విరజ నాసికాలకు తాకొట్టాయి.

"హేవండీ.... ఫ్రెష్ కాఫీ గింజలు... మన ముందే పొడి చేసి ఇస్తారు... మీరు వర్షాన్ని చూస్తూ కథలు రాస్తోంటే నేను వేడివేడి ఉప్మా పొగలు కక్కే కమ్మటి కాఫీ తీసుకువచ్చి మీకి స్తాను....'' అంది.

"అందుకు నేనేం చేయాలి?'' అతడు అడి గాడు ఏదో జరగబోతోందని ఊహించే....

"కాఫీ పొడి తీసుకుందాం...'' అంది.

"ఓ..కె..'' అన్నాడతను. విరజ కాఫీ స్టోర్‌కు వెళ్లింది. అక్కడ వరుసగా కాఫీ పాకెట్స్‌ని ఆనుకొని అందమైన అమ్మాయిల డిజైన్స్, సీనరీస్ కాఫీ కప్పులు ఉన్నాయి...

"ఇదేమిటి చెప్మా... అనుకుంటూ సుతారంగా ఓ కాఫీ కప్పును టచ్ చేసింది.

ఎప్పుడు ఆ కప్పు కింద పడుతుందా? ఎప్పుడు దానికి రెట్టింపు బిల్లు వేద్దామా... అని ఆశగా ఎదురుచూసే కాఫీ షాప్ సేల్స్‌గాళ్స్ సాక్షిగా.... కాఫీ కప్పు నేలమీద పడి, భళ్లుమని కాకుండా "ఫ్ఫ్...'' అని నిట్టూరుస్తూ ప...గి... లి... పోం..యిం..ది.

అంతే...

"కాఫీ కప్పు... నలభై మూడు "సేల్స్ గాళ్ అరి



చింది. క్రికెట్ కామెంటరీలా.... అంటే ఎప్పుడు కస్టమర్లు కాఫీ కప్పులు కిందప డేస్తారా... ఎప్పుడు వాటికి బిల్లు వేద్దామా.... అని వాళ్లెదురుచూస్తున్నట్టు అనిపించింది...


***

పగిలిన కాఫీకప్పుకు మూడొందల అరవై...కాఫీపొడికి ముప్పయి..... టోటల్‌గా మూడొందల తొంబయి... .... సేల్స్‌గాళ్ పైశాచికానందంతో చెప్పింది.

విరజ మొగుడు చూడకుండా సేల్స్‌గాళ్ మీద గయ్‌మంది. "వ్వా...ట్.. అసలు మీరు కాఫీ పొడి అమ్మి సంపాదిస్తున్నారా? పగిలిన కాఫీ కప్పులకు డబ్బులు వసూలు చేస్తున్నారా?" కోపంలో టంగ్ స్లిప్పయి రేజయింది.


"హ్హి..హ్హి..హ్హి... బాగా క్యాచ్ చేశారు మేడమ్.." అంది భలే కనిపెట్టాసారే అన్న ఎక్స్‌ప్రెషన్‌తో సేల్స్ గాళ్.

***



## తప్పదు మరి!

బిపాషా-జాన్ అబ్రహాం గురించిన వార్తలు ఇటీవల కొంత కాలంగా జోరుగా వస్తున్నాయి కదా. కొన్నేళ్లుగా సాగుతున్న వీరి ప్రేమాయణానికి తెర పడినట్టే అని, ఇద్దరూ విడిపోతున్నారనీ.. ఇలా రకరకాలుగా వినిపిస్తున్నాయి. వీటి గురించి బిపాషా మాట్లాడుతూ 'అసలు మా సినిమా వాళ్లంటే మీడియా చేతిలో తోలుబొమ్మల్లాంటి వాళ్లం. మాకు వాళ్లే ప్రేమని అంటగడతారు. మాకు వాళ్లే పెళ్లిళ్లు చేసేస్తారు. ఏం చేస్తాం. ఫీల్డులో వున్నప్పుడు ఇలాంటివి భరించాల్సిందే' అంటూ వేదాంతం వల్లించింది.




"ఆ రాత్రి కాఫీ కప్పు పగలకొడితే నన్ను తిట్టొచ్చుగా... మీరు తిట్టనందుకు నేనెంత ఫీలవుతున్నానో తెలుసా... ఆ రజని మొగుడు మొన్న కప్పుడు పాలు నేల మీద ఒలికాయని... గుప్పెడు స్లీపింగ్ పిల్స్ వేసుకున్నా నిద్రపట్టనంత ఇదిగా తిట్టాడు..." అంటూ వాపోయింది.

"నువ్వు కప్పు పగలగొట్టినందుకు కోపం రాలేదు. పైగా వాడు మొత్తం బిల్లే స్తాడేమో... అంటూ వాడికి హింటిచ్చినప్పుడు తెగ కామెడీగా అనిపించింది అంటూ భార్యను అనునయించాడు.

"నాకదేం తెలియదు... జరిగిన నష్ట పరిహారానికి మీరు కథ రాయాల్సిందే..." అంటూ "కథ రాయాలా..." అని తెగ ఫీలయింది. వెంటనే భార్య మెంటాల్టీ మీదో కథ రాశేడు.

అబ్బాయి... రెమ్యూనరేషన్ వచ్చాక ఆమె థాంక్స్‌ను థాంక్స్ అని చెప్పదు... అతడ్ని చుట్టేసి, హార్ట్ టచ్చింగ్ లాంగ్వేజ్‌లో చెబుతుంది.

***

అట్లా జరిగేక విరజలో బలంగా నాటుకుపోయింది. తను తిక్కపని చేస్తేనే మొగుడికి కలిసొస్తుంది.

అట్లా మొదలెట్టి... దేశవిదేశాలు చూపించమనడం... అవి చూసొచ్చేక కథో, నవలో, ట్రావెలాగో... రాయించడం... అవి అచ్చవ్వడం.... అదే సెంటిమెంటని విరజ ఫిక్సవ్వడం....

ఇది జరిగిన ఆరు నెలల తర్వాత... ఓ రోజు...షాండ్లియర్స్ ఎగ్జిబిషన్‌కు వెళ్లారు.

ఓ ఆరు నెలలు ఈ 'రాసే' పనికి విశ్రాంతి ఇచ్చి, విరజతో సముద్ర తీరాలకు, దీవులకు వెళ్లాలని డిసైడయ్యాడు.

***

ఇది పదివేలు....

ఇది ఇరవై....

ఇది ముప్పయి....చెబుతూనే ఉన్నాడు ఎగ్జిబిషన్ వాడు...

విరజ ఇన్నోసెన్స్ సిక్స్త్ సెన్స్‌ని గోకిందో...."ఈ షాండ్లియర్ ఖరీదు జస్ట్ యాభై వేలుట... బావుంది కదూ..." అంటూ షాండ్లియర్‌ని కదిపింది, ఊపింది... ఓ తోపు తోసింది.

భ..ళ్లు మన్లేదా..... ఘల్లుమన్లేదు... బిల్లు బిల్లంటూ కుప్పకూలిపోయింది షాండ్లియర్... తథాస్తు దేవతలు సారీ, నో కామెంట్ అన్నట్టు కామ్ అయ్యారు.

***

"వద్దు... నువ్వు...నీ వల్ల యాభై వేలు నాకు నష్టమైందని ఫీలవ్వొద్దు... నేను తిట్టలేదని వాపోవద్దు... నీ క్యారెక్టర్‌తో ఓ కామెడీ నవలే రాస్తాను.. కనీసం లక్ష యినా సంపాదిస్తాను..." చెప్పాడు భార్య బేల మొహాన్ని చూసి.

'ప్రామిస్' అంది అతడి చేతులను తన పెదవుల మీద అన్చుకుని.

***

అతడు రైటింగ్ టేబుల్ ముందు కూచున్నాడు. భార్య బలహీనతలను, ఆ బలహీనతలను డామినేట్ చేసే తన మీదున్న బలమైన ప్రేమను గుర్తు చేసుకుంటూ, పెళ్లయిన పదేళ్లుగా భార్య ప్రేమలో విజువలైజ్ చేసుకుంటూ అన్ని సంఘటనలను గుది గుచ్చి నవల రాసేడు. ఆ నవల పేరే 'నెవరెండింగ్',. ఆ నవలకు అందమైన ఎండింగ్ ఉంది.

★